• తప్పిపోయిన చిన్నారులు..

తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

బండ్లగూడ, ఫిబ్రవరి 11 : తప్పిపోయిన ముగ్గురు చిన్నారులను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంబాగ్ విద్యానికేతన్ స్కూల్ సమీపంలో ఉండే అనిల్, సోను దంపతుల ముగ్గురు పిల్లలు తమ ఇంటి సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయారు. కొద్దిసేపటికి గమనించిన పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. తమ తల్లిదండ్రుల పేరు అనిల్, సోను అని మాత్రమే పిల్లలు తెలిపారు. దీంతో పోలీసులు వివిధ పోలీస్‌స్టేషన్ల తోపాటు స్థానికులకు ఈ విషయమై సమాచారం ఇచ్చారు. సాయంత్రం విషయం తెలుసుకున్న సోను, అనిల్ దంపతులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ పిల్లలే అని తెలిపారు. దీంతో ఇన్‌స్పెక్టర్ యాదగిరి విచారణ జరిపి ముగ్గురు పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బెదిరింపులు..

ముగ్గురిపై కేసు నమోదు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 : ఓ రైతు వ్యవసాయ భూమిలోకి చొరబడిన ముగ్గురు వ్యక్తులపై శంషాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. మండలంలోని రాయన్న గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 11లో జనార్దన్‌రెడ్డి అనే వ్యక్తికి 22 గుంటల భూమి ఉన్నది. ఈ భూమికి సంబంధించిన వ్యవహారం కోర్టులో కొనసాగుతున్నది. అయితే అదే గ్రామానికి చెందిన తాళ్ల రాములు గౌడ్, అతడి భార్య రామాదేవి, కొడుకు శ్రావణ్‌గౌడ్ అకారణంగా జనార్దన్‌రెడ్డి భూమిలోకి వచ్చి అతడి అగ్రికల్చర్ ఫామ్స్ మేనేజర్ నాగేశ్వర్‌రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు, జనార్దన్ రెడ్డి వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీసీ కులగణన సమగ్రంగా చేయాలి

• జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య

బీసీ కులాల సమగ్ర గణన చేపట్టాలంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ఈశ్వరయ్య, చంద్రకుమార్, విశ్వేశ్వర్‌రావు, తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 11 : బీసీ కులగణన మొక్కుబడిగా కాకుండా సమగ్రంగా నిర్వహించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. పీపుల్స్ కమిటీ ఆన్ కాస్ట్ సెన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆది నుంచి బీసీలు అన్యాయానికి గురవుతూనే ఉన్నారని, 2011లో కులగణన చేసినా బహిర్గతపర్చలేదన్నారు. బీసీల కులగణన కోసం అవసరమైతే దేశాన్ని జల్లెడ పట్టాలని, అప్పుడే లెక్కలు తేలుతాయన్నారు. కులగణన వారంలో పూర్తవుతుందని, అందుకు తగిన డ్రాఫ్ట్‌ను రూపొందించానన్నారు. రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీసీలకు వ్యతిరేకమైనా ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బహిరంగా కులగణన చేపడుతామని ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, ప్రొఫెసర్ మురళీమనోహర్, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ వెంకట నారాయణ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ సురేంద్రబాబు, డాక్టర్ పృథ్వీ రాజ్‌యాదవ్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ప్రొఫెసర్ తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

పోటీపడి ఆడేవాళ్లం

• సినీ నటుడు అల్లరి నరేశ్

స్పోర్ట్స్ హబ్‌ను ప్రారంభిస్తున్న సినీనటులు అల్లరి నరేశ్, ఆర్యన్ రాజేశ్

మణికొండ, ఫిబ్రవరి 11: ఆటలంటే ఇప్పుడు కాస్త ఆసక్తి తగ్గినా చిన్నప్పుడు తన అన్నతో పోటీపడి ఆడేవాడినని సినీ నటుడు అల్లరి నరేశ్ అన్నారు. ఆదివారం మణికొండలోని ఈవీవీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరా స్పోర్ట్స్ హబ్‌ను తన సోదరుడు ఆర్యన్ రాజేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికీ తాను రోజూ గంటపాటు షటిల్ ఆడుతుంటానని, శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతోపాటు మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. గ్రేటర్ సిటీల్లో చిన్నచిన్న మైదానాలు కూడా కన్పించడం లేదన్నారు. ఇంత పెద్ద స్పోర్ట్స్ హబ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎకరం పైగా విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్పోర్ట్స్ హబ్‌లో క్రికెట్ నెట్, మల్టీ బాక్స్ క్రికెట్, స్విమ్మింగ్ పూల్, టెన్నిస్‌తోపాటు వీఆర్ గేమ్స్ ఆడేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అరుణ్‌కుమార్, ఇక్బాల్, రాజశేఖర్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ కళాశాల విద్యార్థులకు అవగాహన

అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహావీర్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్ డిప్లొమా ఫైనల్ ఇయర్ విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 11: విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని మహావీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. కళాశాల ఆవిష్కరణ కౌన్సిల్(11 సి) విభాగం ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్ డిప్లొమా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు డూక్టో ఎయిర్ సిస్టమ్ కార్మాగారంలో ప్రత్యేకంగా యంత్రాల పనితీరుపై రెండురోజుల అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదివిన పుస్తక జ్ఞానాన్ని సాధన ద్వారా ప్రత్యేక్షంగా చూసి అనుభవజ్ఞులు కావడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. విద్యార్థులు ఫీల్డ్ విజిట్ ద్వారా అనుభవంతో మంచి ఉద్యోగాలను కంపెనీలలో పొందేందుకు ఉపయోగపడతాయన్నారు. మహావీర్ కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబుద్ధులతోపాటు అనేక రంగాల్లో మెరుగైన శిక్షణలు అందిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ తమ జీవితాలకు బంగారు భవిష్యత్తును వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ సంరెడ్డి ధనుంజయ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, మెకానికల్ హెచ్‌వోడీ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ వీవీ ప్రతిభాభారతీ, కృష్ణదీపక్, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి.. మీరే మాకు న్యాయం చేయండి

మీడియాతో మాట్లాడుతున్న ఆగ్రా స్వీట్స్ యజమని కుమార్తె అనామిక ఘోష్

వెంగళరావునగర్, ఫిబ్రవరి 11 : 'మా దుకాణంలోకి మేము వెళ్తే మా పైనే కేసులా? ఇదెక్కడి న్యాయం? కబ్జాదారుడికే పోలీసులు వత్తాసు పలుకుతూ.. మాకు తీరని అన్యాయం చేస్తున్నారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి న్యాయం చేయాలని ఆగ్రా స్వీట్స్ యజమాని కుమార్తె అనామిక ఘోష్ కోరారు. ఆదివారం ఎల్లారెడ్డిగూడ ఆగ్రా స్వీట్స్ బయట ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మరీ ఇంత అన్యాయం ఎక్కడా లేదన్నారు. ఆగ్రా స్వీట్స్ షాప్ లైసెన్స్ తమ పేరుతో ఉందని, ఇంట్లోని డాక్యుమెంట్లు, డబ్బు, బంగారం, రూ.2కోట్ల విలువైన డాక్యుమెంట్లను దినేష్ కచ్వా తీసుకెళ్లాడని, షాప్‌ను ఆదీనంలోకి తీసుకుని తమపైనే కేసులు పెడుతున్నాడని, మధురానగర్ పోలీసులు తమను పట్టించుకోవడంలేదని ఆమె వాపోయారు. దినేష్ కచ్వాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన ఆగ్రా స్వీట్స్ షాపును తమకు అప్పగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి

సదస్సులో పాల్గొన్న వేదకుమార్, విద్యార్థులు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 11: రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణంలో గ్రంథాలయ వ్యవస్థ– డిజిటల్ కాలంలో అభివృద్ధి, కర్తవ్యం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సాహితీవేత్తలు ఎం.వేదకుమార్, భూమన్, కవి యాకూబ్, విద్యావేత్తలు ఎన్.ఉపేందర్ రెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్ విఆర్‌శర్మ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి నేటి వరకు ప్రజలకు విజ్ఞానాన్ని పంచడంతోపాటు చైతన్యం తీసుకురావడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సీఏ ప్రసాద్, రాజిరెడ్డి, జగదీశ్వర్‌రావు, జి.వెంకటకృష్ణ, ఉమా మహేశ్వర్, విశ్వేశ్వరరావు, వాసిరెడ్డి నవీన్, కత్తి పద్మ, శాంతారావు, సురేశ్, హరిత, యజ్ఞమూర్తి, రవికుమార్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీకి గుణపాఠం చెప్పాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 11: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. ఆదివారం కాటేదాన్‌లోని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నదని, దీనికి నిరసనగా ఫిబ్రవరి 16న జరగనున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. రైతులు, కార్మికులు లక్షలాదిగా తరలివచ్చి బంద్‌లో భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడుఎన్.రాజు, కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు రుద్రకుమార్, సహాయ కార్యదర్శి దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.మల్లేశ్, ప్రవీణ్‌కుమార్, రాములు, చందు, లలిత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా ఇంజిక్షన్లు

విద్యార్థులకు ఇంజిక్షన్లు అందజేస్తున్న హీమోఫిలియా సొసైటీ,ఇంటాక్ ఫౌండేషన్ ప్రతినిధులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 11:హీమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఆరోగ్య సమస్యలు ఎదురు కావద్దన్న ఉద్దేశంతో హీమోఫిలియా సొసైటీ ఆఫ్ హైదరాబాద్, ఇంటాక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా ఇంజిక్షన్లు వేశారు. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని లిటిల్ స్టార్ ఆస్పత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 37మంది హీమోఫిలియాతో బాధపడుతున్న విద్యార్థులకు రూ. 10 లక్షల విలువైన ఫ్యాక్టర్-8, 9 ఇంజిక్షన్లను ఉచితంగా వేసినట్లు హీమోఫిలియో సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఈ ఇంజిక్షన్లు వేసుకోవడం వల్ల శరీరంలో అంతర్గతంగా రక్తస్రావం నివారించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో హిమోటాలజీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రావ్య, సుస్మిత, ఇంటాక్ ఫౌండేషన్ ప్రతినిధి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి వివరాలు సేకరణ

అంబేద్కర్‌నగర్‌లో వివరాలు సేకరిస్తున్న అధికారులు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 11: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో గృహజ్యోతి పథకం కింద దరఖాస్తుదారుల నుంచి విద్యుత్‌శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 46లోని అంబేద్కర్‌నగర్‌లో విద్యుత్‌శాఖ అధికారులు బస్తీలోని పేదలకు సంబంధించిన కరెంట్ మీటర్ల వివరాలను, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డుల వివరాలను తీసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు త్వరలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించనున్నామని అధికారులు తెలిపారు.

రెజ్లింగ్‌లో కార్వాన్ సోదరుల సత్తా

తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-20 రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఇటీవల వరంగల్‌లో జరిగాయి. ఈ పోటీల్లో కార్వాన్ నియోజకవర్గం సబ్జిమండికి చెందిన ముగ్గురు సోదరులు ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. కార్వాన్ సబ్జిమండికి చెందిన కట్ట మణిశంకర్ 86 కేజీల విభాగంలో, కట్ట ఘని శంకర్ 82 కేజీల విభాగంలో, కట్ట సాయిశంకర్ 130 కిలోల విభాగంలో బంగారు పతకాలను సాధించారు. వీరు ముగ్గురు సొంత అన్నదమ్ములు కావడం విశేషం. వీరిని ఆదివారం వీరాభిమన్యు వ్యాయామశాల ఫహిల్వాన్ కట్ట లింగం సన్మానించారు

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 11

ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

బండ్లగూడ, ఫిబ్రవరి 11 : కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురైన ఓ వృద్ధుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కాళీమందిర్ దర్గా కాలేజ్‌ఖాన్ ప్రాంతానికి చెందిన కె. నరసింహ(60) కార్పెంటర్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి ఆయన మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. ఈ విషయమై కుటుంబసభ్యులతో గొడవ జరిగింది. శనివారం ఉదయం ఆయన పని నిమిత్తం బయటకు వెళ్లాడు. పని దొరకకపోవడంతో మధ్యాహ్నం మరోసారి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ జూబ్లీహిల్స్ యువసేన అధ్యక్షుడిగా తరుణ్‌కుమార్

నియామకపత్రాన్ని అందుకుంటున్న నాందేడ్ తరుణ్‌కుమార్

వెంగళరావునగర్, ఫిబ్రవరి 11: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువసేన అధ్యక్షుడిగా నాందేడ్ తరుణ్‌కుమార్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారి శ్రీనివాస్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా తరుణ్‌మాదిగ మాట్లాడుతూ..తనను జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బంగారి శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ, మణి, రంజిత్ రాజ్, కుమార్, అనిల్ తదితరుల పాల్గొన్నారు.

అయోధ్యకు తరలిన భక్తులు

అయోధ్యకు బయల్దేరుతున్న రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 11: అయోధ్య రామమందిర నిర్మాణం ప్రతి హిందువు జీవిత కల నెరవేరిందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అయోధ్య కర సేవకులు, బీజేపీ నాయకులు, రామభక్తులతో కలిసి అయోధ్యలోని శ్రీరాముడిని దర్శించుకునేందుకు బయలుదేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఆస్తా స్పెషల్ ట్రైన్‌లో అయోధ్య రామమందిరానికి బయలుదేరుతున్న ప్రయాణికుల యాత్రకు మాజీ చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీ నుంచి

మణికొండ : మణికొండ మున్సిపాలిటీ నుంచి భారీ ఎత్తున అయోధ్య రామమందిర దర్శనానికి నాయకులు తరలివెళ్లారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఆధ్వర్యంలో రామ భక్తులు మణికొండ మున్సిపాలిటీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి అయోధ్యకు నాయకులు, భక్తులు, ప్రజలు బయల్దేరారు. మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సిద్ధప్ప, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు బీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామ భక్తుల యాత్రను ప్రారంభిస్తున్న మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

కళాకారులకు ఐకాన్ అవార్డులు ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 11 : ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ఆదివారం 'ఇండియన్ పవర్ ఐకాన్' అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. విద్య, వైద్యం, నాట్యం, సంగీతం, సాహిత్యం తదితర రంగాల లబ్ధప్రతిష్టులైన పలువురికీ విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, దైవజ్ఞశర్మ, చిల్లా రాజశేఖర్ రెడ్డి, సుధానాయుడు, నిర్వాహకులు రంజిత్ పాల్గొని సత్కరించి వారి సేవలను కొనియాడారు.

అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 11: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉన్నదని దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మోతీనగర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ విగ్రహానికి ఆదివారం పుష్పాంజలి నిర్వహించారు. విగ్రహ పరిరక్షణ కమిటీ బోర బండ డివిజన్ అధ్యక్షుడు బొట్టుశివ మాట్లాడుతూ.. 9 ఏండ్లుగా అంబేద్కర్‌కు ఈ పుష్పాంజలి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాస్ దశరథ్, శేఖర్, లక్ష్మణమూర్తి, రాజు, హన్మంతరావు గైక్వాడ్, లక్ష్మణ్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన నేతలు

దేరంగుల బాలయ్య సేవలు చిరస్మరణీయం

వెంగళరావునగర్, ఫిబ్రవరి 11 : వడ్డెరల సంక్షేమానికి దేరంగుల బాలయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి అన్నారు. ఆదివారం సంజయ్‌నగర్‌లో జరిగిన బాలయ్య 34వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మాట్లాడుతూ.. వడ్డెరల సంక్షేమం కోసం బాలయ్య ఎంతో కృషి చేశారన్నారు. క్వారీల వద్దకు కాలి నడకన వెళ్లి వడ్డెరలను చైతన్యవంతుల్ని చేశారన్నారు. బాలయ్య చేసిన సేవలు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, వడ్డెర సంఘం ముఖ్య సలహాదారులు ఓర్సు కృష్ణయ్య, ఓర్సు ఆడివయ్య, కోశాధికారి దండుగుల అనంతరావు, డా.సత్యనారాయణ, బొజ్జయ్య నాయక్, రాహుల్, సింగారి శ్రీనివాస్, మన్సూర్, ఎగ్బాల్, సాబేర్, లింగమర్తి, ఆర్కే వేణు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ అభివృద్ధి మ్యానిఫెస్టో విడుదల

పార్లమెంట్ నియోజకవర్గం సికింద్రాబాద్ అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత సీఏ వేణుగోపాల స్వామి రూపొందించిన మ్యానిఫెస్టోను కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ ప్రతినిధులు హర్షవర్ధన్, రంగారెడ్డి, సుశృత్‌లు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూరజ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, ఫిబ్రవరి 11

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client have entered into an Agreement of Sale with **SMT.MAHANKALI NIKITHA** W/o.Kondoor Venugopal, aged about 36 years, Occupation: Software Engineer, R/o. Flat No.102, 1st Floor, Block-E, Whistling Woods, Kokatpet, Gandipet Road, Kokapet, Rangareddy District-500075, Aadhar No.3276 5112 0380, Ph.No.9866657649 for Purchasing their Property i.e. **3BHK Flat bearing no.E-102 in First Floor of "E" (EUCALYPTUS) Block in "WHISTLING WOODS", with a carpet area of 1182.78 Square Feet, equivalent plinth area of 1352 Square feet, equivalent super built up area of 1730 Square Feet, along with proportionate undivided share of land admeasuring 56.86 Square Yards, out of total land admeasuring acres 4-19 guntas in Survey No.150, situated at NARSINGI VILLAGE & GRAM PANCHAYAT, GANDIPET MANDAL, RANGA REDDY DISTRICT, TELANGANA STATE.** If any person/s, Financial Institutions, Banks, Government etc. have got any objection or any rights, title, or interest whatsoever in respect of the above transaction, they shall/ intimate me about the same along with original documents within 7 days or else my client shall go ahead with the above deal and .In default the sale will be completed and objection if any received thereafter may be deemed to have been waived.

Sattor Raghavender Goud, Advocate
Flat No. 303, Madhuri Mansion, H.No. 3- 6-260, Himayathnagar, Hyderabad-29, Cell: 9885666866

PUBLIC NOTICE

General Public are hereby informed that my client N. Ajay Kumar S/o. N. Nageswarao, Personal Assistant to Smt. N. Brahmani and Resident of Flat No. G3, Sri Kotas Lakeview Enclave, Vivek Nagar, Kukatpally, Hyderabad. And on her instruction 06.02.2024 travelling on his Yamaha FZAP09CS9599 from his office situated at 8-293/82/A/ 1286, Plot No. 1286, Road No. 1 & 65, Jubilee Hills to Ameerpet and was carrying original document- 1. Exchange deed Doc. No. 7607/2017 dated 11/12/2017, 2. Gift Deed vide Doc. No. 69/2016 dated 16/01/ 2016, 3. Power of attorney Doc. No. 486/2013 dated 18/02/2013 and 4. Sale Deed Doc. No. 11209/2007 dated 10/09/2007 to hand over the original document to company Advocate to get opinion and on reaching the advocate office , he found that the said folder containing original documents was missing and are not traceable. If any person/s finds above detailed document then kindly return the same to the undersigned forthwith.

Gutha. Mallikharjuna Rao,
Advocate, Flat No.509, Block 3A, Divya Sakthi Apartments, Ameerpet, Hyderabad-16, Ph No.9948090190.